



RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక




నల్లగొండ | epaper.news war.com | గురువారం 27 ఆగస్టు 2026 | సంపుటి :16 సంచిక :137 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



### యువతతో ప్రధాని
## సంభాషణ.. ‘ఖేలో ఇండియా డైలాగ్’లో పాల్గొననున్న మోదీ

జాతీయ క్రీడా దినోత్సవం–2026 సందర్భంగా రేపు(బుధవారం) ఉదయం 11:00 గంటలకు ‘ఖేలో ఇండియా డైలాగ్’ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.



2 లో..

### కృతి సనన్ రాఖీ యాడ్
## తొలగింపు.. వివాదం నేపథ్యంలో సంస్థ కీలక నిర్ణయం..

బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన రక్షాబంధన్ ప్రత్యేక ప్రకటనపై వివాదం రేకెత్తడంతో జివా సంస్థ వెనక్కి తగ్గింది. కృతి సనన్ నటించిన ఆ ప్రకటనను సంస్థ తాజాగా తొలగించింది.



### బ్రో.. కాస్త ఆగు: రాహుల్‌కు
## కంగనా రనౌత్ కౌంటర్

నటి కృతి సనన్ వివాదంలో ‘పితృస్వామ్యాన్ని కూల్చేయండి’ అన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు కంగనా రనౌత్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ అధికారిక ఖాతాలో పోస్ట్ అయిన కొన్ని చిత్రాలను ఆమె రీషేర్ చేశారు. మహిళా రిజర్వేషన్, ట్రిపుల్ తలాక్ విషయాల్లో కాంగ్రెస్ వైఖరిని తప్పుపడుతూ ఈ చిత్రాలను బీజేపీ పోస్ట్ చేసింది



### నిరసనల్లో ఆస్తులను ధ్వంసం
## చేసే వారిపై కఠిన చర్యలు..

నిరసనలు, అల్లర్ల సమయంలో ప్రభుత్వ లేదా పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పశ్చిమ బెంగాల్ సర్కార్ సిద్ధమైంది. ‘పశ్చిమ బెంగాల్ ప్రజా శాంతిభద్రతల నిర్వహణ (సవరణ) చట్టం, 2026’ను అమల్లోకి తెచ్చింది. ఇకపై ప్రభుత్వ లేదా పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటానికి, ప్రభుత్వ ఆస్తులను రక్షించడానికే ఈ ‘యాంటీ–గూండా చట్టం’లోని భాగాన్ని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

2



# భారత్ ధర్మశాల కాదు..

- నివసించే హక్కు కేవలం ఈ దేశ పౌరులకు మాత్రమే
- అక్రమ చొరబాట్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాలి
- భూ సరిహద్దుల భద్రతను మరింత పటిష్ఠం
- సరిహద్దుల్లో ఉన్న అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చలు
- దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలి
- దేశ భద్రతపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు..

ఢిల్లీ

2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా ఎదగాలంటే దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అక్రమ చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ ముప్పులు వంటి సవాళ్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇంటెలిజెన్స్ బ్యూరో నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీ కాన్ఫరెన్స్ ముగింపు సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఆ సమావేశంలో అమిత్ షా భవిష్యత్ భద్రతా వ్యూహంపై కీలక సూచనలు చేశారు. వచ్చే 15-20 ఏళ్లలో దేశ భద్రతను ప్రభావితం చేసే పరిణామాలను ఇప్పటి నుంచే అంచనా వేసి వ్యూహాలను రూపొందించాలని భద్రతా, నిఘా సంస్థలను కోరారు.



2

### వందేమాతరం రెండు చరణాలనే
## పాడతాము: కర్ణాటక సీఎం


తమ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇకపై వందేమాతర గేయానికి సంబంధించి రెండు చరణాలనే ఆలపిస్తామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో స్వాతంత్ర్య వేడుకల్లో ఆరు చరణాల జాతీయ గేయం పాడటంపై కూడా సీఎం డీకే శివకుమార్ స్పందించారు. తనకు తెలియకుండానే ఇది జరిగిపోయిందని అన్నారు.

### సుస్మితను ప్రశ్నించే హక్కు
## మాకు లేదు: కొండా మురళి



2

సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు. సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు.



2

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం.. రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి నుంచి

### హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్
## ప్రభుత్వం దెబ్బతీసింది



2

కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో 22గా బాధితులతో హరీశ్‌రావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు.



2

### ధరణితోనే అనేక భూ
## సమస్యలు.. గత ప్రభుత్వంపై వీహెచ్ ఫైర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రభుత్వ సలహాదారుడు వి.హనుమంతరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(బుధవారం) గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు తెలంగాణ యువకుల మృతి

ఇంటర్నెట్ డెస్క్,

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన యువకులు మృతిచెందారు. ఫ్లోరిడాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. మృతుల్లో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ ఉన్నారు. రాహుల్ సుమారు మూడు నెలల క్రితమే అమెరికాకు వెళ్లాడు. ఉన్నత చదువులు లేదా ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన కొద్దికాలానికే రోడ్డు ప్రమాదంలో అతను ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగళవారం రాత్రి మొత్తం ముగ్గురు స్నేహితులు కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కారు చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రాహుల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాహుల్ మృతితో నవీపేట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. మూడు నెలల క్రితమే అమెరికా వెళ్లిన యువకుడు ఇలా అనూహ్యంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు. రాహుల్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# యువతతో ప్రధాని సంభాషణ.. 'ఖేలో ఇండియా డైలాగ్'లో పాల్గొననున్న మోదీ

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

జాతీయ క్రీడా దినోత్సవం-2026 సందర్భంగా రేపు(బుధవారం) ఉదయం 11:00 గంటలకు 'ఖేలో ఇండియా డైలాగ్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. క్రీడలు, యువ నాయకత్వం, ఫిట్‌నెస్, దేశ నిర్మాణంపై యువతతో చర్చించనున్నారు. 'యువ సంవాద్'లోని కీలక అంశాలపై మాట్లాడనున్నారు. క్రీడా మౌలిక వసతులు, కోచింగ్, స్పోర్ట్స్ సైన్స్‌పై ప్రత్యేక చర్చ నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని రెండు కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు.

### యువ నాయకులు పెరిగేలా..

యువ నాయకత్వం, స్వచ్ఛంద సేవలను ప్రోత్సహించడం వంటి వాటిపై మోదీ ప్రసంగం ఉండనుంది. భవిష్యత్తు నైపుణ్యాలు, పౌర బాధ్యతపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేయనున్నారు. యువత ఆకాంక్షలు జాతీయ క్రీడా విధానంలో భాగం కావాలని ప్రధాని పిలుపునివ్వనున్నారు. అలాగే 2026 ఒలింపిక్స్ లక్ష్యంగా ప్రతిభావంతుల గుర్తింపు, శిక్షణలపై ఆయన చర్చ నిర్వహించనున్నారు.

### 'నషా ముక్త్ యువ' ఉద్యమంపై ప్రత్యేక సంభాషణ

ప్రధాని మోదీ 'నషా ముక్త్ యువ' ఉద్యమంపై యువతతో ప్రత్యేకంగా సంభాషించనున్నారు. క్రీడల ద్వారా మాదక ద్రవ్యాల వ్యసనాలను రూపుమాపడానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా యువతతో ప్రముఖ భారత క్రీడాకారులు, పతక విజేతలు తమ అనుభవాలను పంచుకోనున్నారు. భవిష్యత్తు నిర్మాణానికి సూచనలు చేయనున్నారు.

# భారత్ ధర్మశాల కాదు..

**నివసించే హక్కు కేవలం ఈ దేశ పౌరులకు మాత్రమే**

**అక్రమ చొరబాట్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాలి**

**భూ సరిహద్దుల భద్రతను మరింత పటిష్ఠం**


**సరిహద్దుల్లో ఉన్న అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చలు**

**దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలి**

**దేశ భద్రతపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు..**

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా ఎదగాలంటే దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అక్రమ చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ ముప్పులు వంటి సవాళ్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇంటెలిజెన్స్ బ్యూరో నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీ కాన్ఫరెన్స్ ముగింపు సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఆ సమావేశంలో అమిత్ షా భవిష్యత్ భద్రతా వ్యూహంపై కీలక సూచనలు చేశారు. వచ్చే 15-20 ఏళ్లలో దేశ భద్రతను ప్రభావితం చేసే పరిణామాలను ఇప్పటి నుంచే అంచనా వేసి వ్యూహాలను రూపొందించాలని భద్రతా, నిఘా సంస్థలను కోరారు. అక్రమ వలసదారుల అంశంపై అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'ఈ దేశం ధర్మశాల కాదు. ఈ దేశంలో నివసించే హక్కు కేవలం ఈ దేశ పౌరులకు మాత్రమే ఉంటుంది' అని అన్నారు. అక్రమ చొరబాట్లు దేశ భద్రతతో పాటు ఆర్థిక స్థిరత్వం, జనాభా సమతుల్యతకు కూడా ముప్పుగా మారే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రతా వ్యవస్థలు అక్రమ చొరబాట్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాలని సూచించారు. దేశంలోని భూ సరిహద్దుల భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టిందని హోంమంత్రి తెలిపారు. గత ఎనిమిది నెలల్లో సరిహద్దుల్లో ఉన్న అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చలు జరిపిందని, నాలుగు స్తంభాల సరిహద్దు భద్రతా వ్యవస్థను రూపొందించినట్లు చెప్పారు.



తక్కువ సమయంలో భారత్‌ను అక్రమ చొరబాట్ల నుంచి విముక్తి చేయడమే లక్ష్యమని అమిత్ షా పేర్కొన్నారు.

# కృతి సనన్ రాఖీ యాడ్ తొలగింపు.. వివాదం నేపథ్యంలో సంస్థ కీలక నిర్ణయం..

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన రక్షాబంధన్ ప్రత్యేక ప్రకటనపై వివాదం రేకెత్తడంతో జివా సంస్థ వెనక్కి తగ్గింది. కృతి సనన్ నటించిన ఆ ప్రకటనను సంస్థ తాజాగా తొలగించింది. కృతి ధరించిన దుస్తులపై సోషల్ మీడియాలో విమర్శలు రావడం, అనంతరం నటి కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు ఈ వివాదాన్ని మరింత పెంచాయి రక్షాబంధన్ నేపథ్యంలో రూపొందించిన ఈ ప్రకటనలో కృతి సనన్ బ్రాలెట్ తరహా బ్లౌజ్ ధరించి కనిపించారు. ఈ ప్రకటనలో కృతి డ్రెస్సింగ్‌పై కొంతమంది సోషల్ మీడియా యూజర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రక్షాబంధన్ వంటి సాంప్రదాయ పండుగకు ఈ తరహా దుస్తులు సరిపోతాయా అంటూ ప్రశ్నలు వచ్చాయి. ప్రకటనలో కుక్కకు రాఖీ కట్టే సన్నివేశం కూడా చర్చకు దారితీసింది. ఈ వివాదంపై నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ స్పందించారు. రాఖీ కట్టే సమయంలో బికినీ లేదా లోదుస్తులు ఎందుకు ధరించాలి అని కంగనా ప్రశ్నించారు. మహిళలకు ఎన్నో రకాల దుస్తులు అందుబాటులో ఉన్నప్పుడు రక్షాబంధన్ ప్రకటన కోసం ఇలాంటి స్టైలింగ్ ఎందుకు ఎంచుకున్నారని కంగనా వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనను కావాలనే వివాదాస్పదంగా రూపొందించారని కూడా ఆమె అభిప్రాయపడ్డారుకంగనా వ్యాఖ్యలతో పాటు సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై కృతి సనన్ కూడా స్పందించింది. మహిళ ఏ దుస్తులు ధరించాలనే విషయంపై సమాజం ఎప్పటికీ తీర్పులు ఇస్తూనే ఉంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. సంస్కృతి, సాంప్రదాయాలు ఒక మహిళ ధరించే దుస్తుల్లో కాకుండా ఆమె హృదయంలో ఉంటాయని కృతి పేర్కొంది. కేవలం దుస్తులను ఆధారంగా చేసుకుని ఒక మహిళకు తన సంస్కృతి పట్ల గౌరవం ఉందా లేదా అని నిర్ణయించడం సరికాదని ఆమె అభిప్రాయపడింది.వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో జువెలరీ బ్రాండ్ జివా తన రక్షాబంధన్ ప్రకటనను తొలగించింది. కృతి సనన్ ప్రకటనపై వచ్చిన విమర్శలు, సోషల్ మీడియా చర్చల మధ్య ఈ నిర్ణయం తీసుకుంది. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగల పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని బ్రాండ్ పేర్కొంది. ఆ గౌరవంతోనే ప్రకటనను ఉపసంహరించుకున్నట్లు తెలిపింది.

# వందేమాతరం రెండు చరణాలనే పాడతాము: కర్ణాటక సీఎం

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

తమ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇకపై వందేమాతర గేయానికి సంబంధించి రెండు చరణాలనే ఆలపిస్తామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో స్వాతంత్ర్య వేడుకల్లో ఆరు చరణాల జాతీయ గేయం పాడటంపై కూడా సీఎం డీకే శివకుమార్ స్పందించారు. తనకు తెలియకుండానే ఇది జరిగిపోయిందని అన్నారు. ఇకపై మాత్రం రెండు చరణాల జాతీయ గేయం ఉంటుందని స్పష్టం చేశారు.వందేమాతరం గేయానికి సంబంధించి రెండు చరణాలే పడాలన్న 1937 నాటి తీర్మానికి కట్టుబడి ఉండాలని గత వారం జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ నిర్ణయించింది. జాతీయ గేయానికి సంబంధించి ఆరు చరణాలు పాడాలనే నిబంధనకు కేంద్రం చట్టరూపం ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుంది.'ఈ దేశంలో భిన్న రకాలు వర్గాలు ఉన్నాయి. కాబట్టి అందరితో కలిసి ముందుకు నడవాలని మేము విశ్వసిస్తాము. మా సిద్ధాంతం అదే' అని ముఖ్యమంత్రి అన్నారు. అందరినీ గౌరవించాలని చెప్పారు. సూర్యచంద్రులు, గాలి, నీటికి ఏ మతమూ లేదని వ్యాఖ్యినంచారు. హిందూ వర్సెస్ హిందుత్వవాదంపై జరుగుతున్న చర్చ విషయంలో సీఎం శివకుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం.. రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి నుంచి

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

'డిజిటల్ అరెస్ట్' పేరుతో 85 ఏళ్ల రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు మోసం చేసిన ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(చీ×ూ) అధికారినంటూ గుర్తుతెలియని వ్యక్తి బాధితుడికి ఫోన్ చేశాడు. ఆయన ఆధార్ వివరాలతో రూ.2.50 కోట్ల మోసం జరిగిందని రిటైర్డ్ ఉద్యోగిని నిందితుడు భయపెట్టాడు. అనంతరం ఈ కేసు నుంచి బయటపడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(=దీ×) వెరిఫికేషన్ పేరుతో నమ్మించి.. తన బ్యాంక్ ఖాతాలో రూ.85.20 లక్షలు జమ చేయాలని బాధితుడికి సైబర్ కేటుగాడు సూచించాడు. నిందితుడి మాటలు నమ్మిన బాధితుడు ఆ మొత్తాన్ని అతను సూచించిన ఖాతాలో జమ చేశాడు.మరో రూ.42 లక్షలు చెల్లించాలని నిందితుడు డిమాండ్ చేయడంతో బాధితుడికి అనుమానం వచ్చింది. దీంతో సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన రిటైర్డ్ ఉద్యోగి.. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్(చీజ=ా)లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తెలంగాణ సైబర్ పోలీసులు.. కోయంబత్తూరులోని ఓ ప్రైవేటు బ్యాంక్ బ్రాంచ్‌లో నిందితుడి ఖాతాను గుర్తించి, అందులో ఉన్న రూ.85.20 లక్షలను ఫ్రీజ్ చేశారు. నిందితులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు ౧+జుాదీ డైరెక్టర్ శిఖా గోయల్ సూచించారు.

# బ్రో.. కాస్త ఆగు: రాహుల్‌కు కంగనా రనౌత్ కౌంటర్

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

నటి కృతి సనన్ వివాదంలో 'పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు కంగనా రనౌత్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ అధికారిక ఖాతాలో పోస్ట్ అయిన కొన్ని చిత్రాలను ఆమె రీషేర్ చేశారు. మహిళా రిజర్వేషన్, ట్రిపుల్ తలాక్ విషయాల్లో కాంగ్రెస్ వైఖరిని తప్పుపడుతూ ఈ చిత్రాలను బీజేపీ పోస్ట్ చేసింది ఓ చిత్రంలో రాహుల్ గాంధీ 'పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అని చెబుతారు. దానికి ఓ మహిళ 'మరి ట్రిపుల్ తలాక్ సంగతేంటి?' అని ప్రశ్నిస్తుంది. దానికి రాహుల్ 'అది ఓట్ బ్యాంకు కోసంలే.. కానీ పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అని బదులిస్తారు. ఇంకో చిత్రంలో రాహుల్ మళ్లీ 'పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అని చెబుతారు.అప్పుడు చిత్రంలోని మహిళ 'మీ పార్టీ మహిళా రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఓటు వేసింది కదా' అని ఎద్దేవా చేస్తారు. దానికి రాహుల్ 'అది కూడా ఓట్ గేమే.. అయినా ఆ పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అంటూ సమాధానమిస్తారు.. ఇలా మహిళలకు మేలు జరిగే పలు విషయాల్లో కాంగ్రెస్ అడ్డుపడిందని అర్థం వచ్చేలా బీజేపీ పోస్ట్ పెట్టింది.ఈ చిత్రాలను కంగన షేర్ చేసి, 'బ్రో కాస్త ఆగు.. భారత్ మాతాకీ జై' అని క్యాప్షన్ పెట్టారు. రాహుల్ గాంధీ మహిళల పక్షాన ఎప్పుడూ నిలబడలేదని ఆమె పరోక్షంగా విమర్శించారు.

# సుస్మితను ప్రశ్నించే హక్కు మాకు లేదు: కొండా మురళి

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు.సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. 'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు.కాగా, వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది. అలాగే సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని పీసీసీ నిర్ణయించింది. అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు.

# ధరణితోనే అనేక భూ సమస్యలు.. గత ప్రభుత్వంపై వీహెచ్ ఫైర్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి


గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రభుత్వ సలహాదారుడు వి.హనుమంతరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(బుధవారం) గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌ను కట్టి ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా మార్చారని తెలిపారు. గాంధీభవన్ కూడా ప్రజల సమస్యల పరిష్కార వేదిక అయ్యేలా ముఖాముఖీ కార్యక్రమం చేపట్టారని చెప్పారు.

### ఆ భూములపై అక్రమ రిజిస్ట్రేషన్లు

ఈరోజు ముఖాముఖి కార్యక్రమంలో.. భూములకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా తన దృష్టికి వచ్చినట్లు వీహెచ్ తెలిపారు. పటేల్ పట్వారి విధానం వల్ల భూ సమస్యలు తక్కువగా ఉండేవన్నారు. గత ప్రభుత్వం.. ధరణితో పాటు అనేక సమస్యలు తీసుకొచ్చిందని వ్యాఖ్యానించారు. నాడు ఇందిరా గాంధీ పంచిన భూములను మళ్లీ భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో తప్పిదాలు జరుగుతున్నాయని.. రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలని వి.హనుమంతరావు సూచించారు.

### వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు వ్యతిరేకం..

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధాని అవ్వాలని చూస్తున్నారని వీహెచ్ అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమెరికాలో సాధ్యమని.. భారత దేశంలో కాదన్నారు. ప్రధాని మోదీకి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సంబంధాలు ఉన్నాయని.. అందుకే భారత్‌ను అమెరికాలా చేయాలని మోదీ చూస్తున్నారని అన్నారు. భారత్ సెక్యులర్ దేశమని.. ఇక్కడ వన్ నేషన్ వన్ ఎలక్షన్ సాధ్యం కాదని చెప్పారు. భారత దేశంలో భిన్న మతాలు, భిన్న కులాల ఉన్నాయన్నారు. కేంద్రం చేస్తున్న క్యాస్ట్ సెన్స్, కులగణనలో బీసీల కాలమే లేదని తెలిపారు. అలాంటిది వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎక్కడిదని ప్రశ్నించారు. 70 శాతం ఉన్న బీసీలకు అన్యాయం చేస్తారా అంటూ నిలదీశారు. ముందు బీసీల సంగతి తేల్చాలన్నారు. 'మేము వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు వ్యతిరేకం' అని స్పష్టం చేశారు. కులగణన పేరుతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న ఓట్లకు, ఈసీ లెక్కలకు తేడా ఉందని వీహెచ్ పేర్కొన్నారు.



# నిరసనల్లో ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు..

కోల్‌కతా,

నిరసనలు, అల్లర్ల సమయంలో ప్రభుత్వ లేదా పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పశ్చిమ బెంగాల్ సర్కార్ సిద్ధమైంది. 'పశ్చిమ బెంగాల్ ప్రజా శాంతిభద్రతల నిర్వహణ (సవరణ) చట్టం, 2026'ను అమల్లోకి తెచ్చింది. ఇకపై ప్రభుత్వ లేదా పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటానికి, ప్రభుత్వ ఆస్తులను రక్షించడానికే ఈ 'యాంటీ-గూండా చట్టం'లోని భాగాన్ని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 'పశ్చిమ బెంగాల్ ప్రజా శాంతిభద్రతల నిర్వహణ (సవరణ) చట్టం, 2026' ప్రకారం.. నిరసనల్లో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే, జరిగిన నష్టానికి మూడు రెట్లు పరిహారంతో పాటు వడ్డీని కూడా వసూలు చేస్తారు. ఒకవేళ నిందితులు నష్టపరిహారాన్ని చెల్లించకపోతే.. వారి ఆస్తులను జప్తు చేసి (అటాచ్‌మెంట్) వేలం వేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.నష్టాన్ని అంచనా వేయడానికి.. అల్లరిమూకలు, నిరసనకారులు, వారిని ఉసిగొల్పిన వారి (ఇన్‌స్టిగేటర్స్) నుంచి డబ్బును రికవరీ చేయడానికి ఒక ప్రత్యేక 'స్టాట్యుటరీ క్లెయిమ్స్ కమిషన్' పనిచేస్తుంది. డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడులకు పాల్పడితే చట్టపరంగా తీవ్రమైన చర్యలు ఉంటాయి. ఈ కొత్త నిబంధనలను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి నబన్నాలో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో అధికారికంగా ప్రకటించారు.

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసింది: హరీశ్‌రావు

హైదరాబాద్,

కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో 22ఏ బాధితులతో హరీశ్‌రావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు.

భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారు..

ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ.. భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22-ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమీషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22-ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు.

అసెంబ్లీ సమావేశాల్లో 22-ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం..

రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22-ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో 22-ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బ్రోకర్లకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వొద్దని.. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత బీఆర్ఎస్‌దేనని హరీశ్‌రావు పేర్కొన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# ఆర్థిక-సైనిక చిక్కుముడిలో అమెరికా

అమెరికా మధ్యంతర ఎన్నికలు ఇక ఎంతో దూరంలో లేవు. ఈ ఎన్నికలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అగ్నిపరీక్ష కానున్నాయి. ఈ సమయంలో ట్రంప్ విదేశాంగ విధానాల్లో విజయాల కంటే పరాజయాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆర్థిక రంగం లోనూ ఇదే పరిస్థితి. విజయాల కంటే వైఫల్యాలే ఎక్కువగా ఉన్నాయన్న విమర్శలు తీవ్రంగా వస్తున్నాయి. అధిక ధరలతో, ద్రవ్యోల్బణంతో ఇప్పటికే అమెరికా అల్లాడుతుండగా, టారిఫ్‌ల (సుంకాల) విషయంలో ట్రంప్ దూకుడుకు అమెరికా సుప్రీం కోర్టు కూడా ఇటీవల కొంతవరకు అడ్డుకట్ట వేసింది. రెండోసారి అధ్యక్షుడుగా ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరువాత ప్రజాదరణ గత అధ్యక్షులతో పోలిస్తే తక్కువ స్థాయిలోనే ఉన్నట్టు తేటతెల్లమవుతోంది. దీంతో మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఓటమి పాలైతే తాను అభిశంసనకు గురై, చివరకు జైలుకెళ్లే ప్రమాదం రావచ్చన్న భయం ట్రంప్‌కు పట్టుకుంది. ఇప్పటికే అమెరికా చరిత్రలో రెండుసార్లు అభిశంసనకు గురైన ఏకైక అధ్యక్షుడు ట్రంప్‌నే.

అయితే ఈ రెండు సందర్భాల్లోనూ సెనేట్‌లో ఆయన నిర్దోషిగా బయటపడడం విశేషం. అందువల్ల నవంబర్ ఎన్నికలు తనకు ఎలాంటి రాజకీయ ప్రమాదాలను తెచ్చిపెట్టగలవో ట్రంప్‌కు తన పార్టీ నేతల కంటే కూడా బాగా తెలుసు. అయితే ఇలాంటి ప్రతికూల పరిస్థితి పూర్తి స్థాయి రాజకీయ విపత్తుగా మారే అవకాశం మాత్రం తక్కువగానే కనిపిస్తోంది. 'రెడ్ స్టేట్స్'లో ఉండటంతో, ఆ పార్టీ స్వల్ప మెజారిటీని కొనసాగించే అవకాశం ఉంది. అయితే ప్రతినిధుల సభలో (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) రిపబ్లికన్లకు ఉన్న స్వల్ప మెజారిటీ మాత్రం కోల్పోయే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. 2025 జనవరిలో రెండోసారి శ్వేతభవనం లోకి అడుగుపెట్టిన డొనాల్డ్ ట్రంప్ తాను ప్రపంచానికి శాంతి స్థాపకుడిగా వ్యవహరిస్తానని హామీ ఇచ్చారు. కానీ గత 15 నెలల్లో ఆయన విదేశాంగ విధానంలో ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నారు. ముఖ్యంగా నోబెల్ శాంతి బహుమతిపై అత్యంత ఆసక్తి చూపించడం, తనకే ఆ బహుమతి రావాలని ప్రకటించడం వివాదాస్పదమైంది. గాజా యుద్ధానికి తానే ముగింపు పలికానని, భారత్‌పాకిస్థాన్ మధ్య సంఘర్షణలు యుద్ధంగా మారకుండా అడ్డుచక్రం వేశానని పదేపదే గొప్పలు చెప్పుకున్నారు. దీనిపై అంతర్జాతీయ స్థాయిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఏదేమైనా మధ్యంతర ఎన్నికలకు ముందు ట్రంప్ ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక విదేశాంగ సవాళ్లు రిపబ్లికన్ పార్టీకి కీలక పరీక్షగా మారనున్నాయి.˜ూశ్రీంశీ =ముస – అభివృద్ధికి అడవులు ఆటంకమా? తనకు తాను శాంతి స్థాపకుడిగా ప్రకటించుకున్న ట్రంప్ కోరి ఇరాన్‌తో యుద్ధానికి పాల్పడటం, అదీ తన మిత్రుడైన ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రోద్బలంతో యుద్ధాన్ని మరింత తీవ్ర స్థాయిలో కొనసాగిస్తుండడం ట్రంప్ చేస్తున్న ఘోరమైన అపరాధంగా ప్రపంచ దేశాలు ఎండగడుతున్నాయి. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై , ఆ దేశం అణు ఇంధన శుద్ధి కేంద్రాలపై బాంబు దాడులు ప్రారంభించిన నాటినుంచి ఇరాన్ తీవ్రంగా ప్రతిఘటించడం ట్రంప్‌ను అయోమయానికి గురిచేస్తున్నాయి. అంతేకాకుండా హర్మ్యూజ్ జలసంధిద్వారా నౌకల రాకపోకలను అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించడమే కాదు, అలా చేస్తుండడం ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభానికి దారితీసింది. కానీ హర్మ్యూజ్ జలసంధి తమ భూ భాగమన్న వాదనను ట్రంప్ గత ఆదివారం నుంచి తెరపైకి తీసుకు వచ్చారు. దీనికి ఇరాన్ తీవ్రంగా స్పందించి హర్మ్యూజ్ జలసంధి తమ అధీనంలోనే ఉందని నౌకల రాకపోకలు లేకుండా ఏనాడో తాము జలసంధిని మూసివేశామని ఇరాన్ ప్రకటించింది. ఈయుద్ధంలో అమెరికా విజయం సాధించలేకపోవడం కేవలం అమెరికా సైనిక రంగానికే పరిమితం కాలేదు. అమెరికా ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోడానికి దారితీస్తోంది. అమెరికా రక్షణ వ్యయాన్ని పెంచుతున్నాయి. యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే సైనిక పరికరాలు, సైనిక దళాల నిర్వహణ, ఆయుధాలు, మిత్రదేశాలకు సహాయం వంటి ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉంది. బాండ్ మార్కెట్‌లో వడ్డీ రాబడులు వేగంగా పెరగడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సివస్తోంది. ఇదే



సమయంలో అమెరికా స్థూల జాతీయ రుణం తొలిసారిగా ఈ ఆగస్టులో 40 ట్రిలియన్ డాలర్లను దాటింది. ఈ రుణాన్ని సెకనుకు ఒక డాలర్ చొప్పున తీర్చాలంటే ఒక మిలియన్ సంవత్సరాలకు పైగా పడుతుంది. అయితే దాన్ని అలా పూర్తిగా తీర్చాలని ఎవరూ భావించడం లేదు. అలా చేయాల్సిన అవసరం కూడా లేదు. అసలు సమస్య రుణం మొత్తం ఎంత అన్నది కాదు. చివరి ఒక ట్రిలియన్ డాలర్ల రుణం కేవలం ఐదు నెలల్లోనే చేరింది. అంతేకాదు దానిపై చెల్లించాల్సిన వడ్డీ ఇప్పుడు తీవ్ర ఆర్థిక భారంగా మారుతోంది. ఏటా చెల్లించాల్సిన వడ్డీ ఒక్కటే 2 ట్రిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం. ట్రంప్ చేపడుతున్న ఆర్థిక, సైనిక చర్యల్లో నిర్లక్షమే ఈ పరిస్థితికి కారణం. ట్రంప్ తన మిత్రదేశాలతో, భాగస్వాములతో కూడా ఘర్షణకు దిగుతున్నారు. ముఖ్యంగా కెనడాపై 50 శాతం సుంకాలు విధించగా, కెనడా ప్రధాని మార్క్ కార్నీ కూడా డాలర్‌కు డాలర్ చొప్పున ప్రతీకారం టారిఫ్‌లతో గట్టిగా బుద్ధి చెబుతామని అమెరికాకు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా ట్రంప్ పాలనలో తన కుటుం బం భారీగా లాభపడిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇతర పెట్టుబడిదారుల్లో చాలా మంది నష్టపోయిన సమయంలో ట్రంప్ కుటుంబం క్రిప్టో కరెన్సీ ద్వారా 2 బిలియన్ డాలర్లకు పైగా లాభాలు ఆర్జించిందన్న విమర్శలు వస్తున్నాయి.

# కొండా సురేఖ, చిన్నారెడ్డల ఔట్ ?

**ఆ ఇద్దరిపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం**

**నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు**

**పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి**

**కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ**

**పార్టీలైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి**

**కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు**

**సమావేశంలో క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవి**

హైదరాబాద్,

కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిఓణు ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు , శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు.. అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు




తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధిష్టానం ఏ విధమైన కఠిన నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం. ఈ విషయంలో ఊహాజనిత అంశాలు ప్రచారం చేయొద్దని మల్లు రవి అన్నారు. అయితే కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీ అధ్యక్షుడికి సమర్పించిన నివేదికలో క్రమశిక్షణ కమిటీ పలు సిఫార్సులు చేసినట్లు సమాచారం. పార్టీ నియమాలను కొండా సురేఖ ఉల్లంఘించడం ఇది మూడోసారి. ఇంకా ఉపేక్షిస్తే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి పార్టీలో సుదీర్ఘకాలం ఎన్నో పదవులు అనుభవించారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గానూ పనిచేశారు. ఆయన కూడా పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారు. క్యాబినెట్ ర్యాంకు పదవిలో ఉన్న చిన్నారెడ్డిని కూడా ఆ పదవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కమిటీ నివేదిక నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలపై కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందుపరిచి టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం వీరిపై మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఓ అంచనాకు వచ్చామని మల్లు ర వి పేర్కొన్నారు. అలాగే గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలో క్రమశిక్షణ ప్రధానమైనదని పేర్కొన్నారు. క్రమశిక్షణపైనే పార్టీ గౌరవం ఆధారపడి ఉంటుందన్నారు. ఆ గౌరవం ఉంటేనే మళ్ళీ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. అధిష్ఠానం దీనిపై సమీక్షించి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ వివరాలను మీడియా ద్వారా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

**ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి**

**మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి**

**నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ**

న్యూఢిల్లీ, అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్య్రం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ పక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్దానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# ఇక పైలెట్లకూ డోపింగ్ టెస్ట్‌లు

**మాదక ద్రవ్యాలు వినియోగంచకుండా ఆంక్షలు**

**టెస్ట్ వ్యవహారాలను పరిశీలిస్తున్న డిజిసి**

**కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**

న్యూఢిల్లీ,

ఇకపై ఏడాదికి ఒక్కసారైనా విమాన పైలట్లకు డోప్ టెస్టులునిర్వహించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. పైలట్లు మాదకద్రవ్యాల, మత్తు పదార్థాలు ఉపయోగించకుండా అరికట్టేందుకు, భవిష్యత్తులో కఠినమైన నిబంధనలు తెచ్చేందుకు డీజీసీఏ ప్రస్తుతం విమానయాన సంస్థలతో చర్చలు జరుపుతోందని చెప్పు కొచ్చారు. ప్రస్తుతం మొత్తం పైలట్ల సంఖ్యలో 10 శాతం మందికి మాత్రమే డోప్ టెస్టులు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉందని చెప్పారు. ఏడాదిలో ఒకసారి ప్రతి పైలట్‌కూ పరీక్ష నిర్వహించేలా దీనిని మార్పు చేయాలనే అంశాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పరిశీలిస్తోందన్నారు. భద్రత, నిర్వహణ పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుకెట్–దిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేస్తోందన్నారు. విమానంలోని పైలెట్ డేటా రికార్డర్ దర్యాప్తు సంస్థ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. థాయ్‌లాండ్ నుంచి దిల్లీకి వస్తున్న విమానం ఆగస్టు 4న తీవ్ర కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం పైలట్లు ఇద్దరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. తొలి పరీక్షలో పైలట్–ఇన్– కమాండ్‌కు పాజిటివ్ వచ్చింది. దీని తర్వాత సైకోయాక్టివ్ పరీక్ష నిర్వహించగా.. గంజాయి సేవించినట్లు నిర్ధరణ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు జరుపుతోందని పేర్కొన్నారు. విమానం డేటా రికార్డర్లు, ఇతర భాగాలు సురక్షితంగా ఉన్నందున, త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం పైలట్ నెట్‌వర్క్‌లో కేవలం పదిశాతం మందికి మాత్రమే రాండమ్‌గా డోప్ టెస్టులు నిర్వహిస్తున్నారని రామ్మోహన్ వెల్లడించారు. ప్రతీ పైలట్‌కు సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా రాండమ్‌గా పరీక్ష నిర్వహించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## మద్దెలమ్మ దేవాలయంలో వినాయక, శివలింగ ప్రతిష్ఠాపన



**చౌటుప్పల్ ఆగస్టు 26 (న్యూస్ వార్)**

మణికంఠ నగర్ లో గల శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయంలో పదవ వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా గణపతి పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, వరసిద్ధి వినాయక నందీశ్వర సహిత శివలింగ మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూర్తుల ప్రతిష్టాపన జరిగింది. శివన నక్షత్ర యుక్త, తులా లగ్నమున యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, పూర్ణాహుతి ఆశీర్వచన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. విశేషంగా తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా 27వ తేదీన శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం నుండి మహిళా భక్తులచే మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించే కార్యక్రమం ఉంటుందని అనంతరము విచ్చేసిన భక్తులందరికి అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం జరుపబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు గుర్రం నరసింహ, కార్యదర్శి గోశిక అంజయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు, మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు బడుగు ప్రకాష్,ఉపాధ్యక్షులు వనం రాజు, చిక్క నరహరి, సహాయ కార్యదర్శి కందగట్ల ఆనంద్, సుంకి రవికుమార్, గోశిక కరుణాకర్, పిల్లలమర్రి యాదగిరి, గోశిక భాస్కర్, కర్నాటి శ్రీనివాసులు, కడవేరు శంకరయ్య, రుద్ర యాదగిరి, కోడి వనిత, వనం జయశ్రీ, గడ్డం పద్మ శ్రీ, గోసిక సత్యనారాయణ, గోశిక రవి, గోషిక వెంకటేశం, పాల్గొనడం జరిగింది.

## ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం



**చౌటుప్పల్ ఆగస్టు 26 (న్యూస్ వార్)**

ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ చౌటుప్పల్ బ్రాంచ్ సర్వసభ్య సమావేశాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సొసైటీ వైస్ చైర్మన్ పి ఆర్ వి పి ఎస్ రాజు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన సొసైటీ పనితీరు, మరియు సొసైటీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలను ఆయన సభ్యులకు వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ ఎం నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కోఆపరేటివ్ సొసైటీ గత 29 సంవత్సరాలుగా ఖాతాదారులకు సేవలందిస్తుందని ప్రస్తుతం 45 బ్రాంచీలుగా కొనసాగుతూ 1,25,000 మంది ఖాతాదారులను కలిగి ఉందని ప్రస్తుతం సొసైటీ 5500 కోట్ల రూపాయల లాభాలతో నడుస్తుందని వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న డైరెక్టర్లు ఏ సోమలింగం గౌడ్, ఎం శ్రీనివాసులు, కే లావణ్య ఈ సందర్భంగా సొసైటీ అభివృద్ధి కోసం ఇంటి రుణాలను మరియు వ్యాపార రుణాలను మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎక్కువ మొత్తంలో ఇవ్వాలని సూచించారు. సభ్యుల నుండి డిపాజిట్లు కూడా సేకరించాలని అన్నారు ఈ సర్వసభ్య సమావేశంలో డైరెక్టర్లు, సభ్యులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గా ప్రతిమ సింగ్

**కామారెడ్డి ఆగస్టు 26 (న్యూస్ వార్)**

జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వన్ సెప్టెంబర్ 10 వరకు సెలవులో వెళ్లిన నేపథ్యంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఇంచార్జ్ కలెక్టర్గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరిన ఆమె జిల్లాలో నిర్వహించేఎస్ఐర్ గ్రామ సభలను సద్వినియోగం చేసు కోవాలని ప్రజలను కోరారు. గురువారం రోజున నిర్వహించే ఈ గ్రామ సభల్లో ముసాయిదా ఓటరు జాబితాను చదివి వినిపించి, మరణించిన, వలస వెళ్లిన, డూప్లికేట్, గైర్హాజరు ఓటర్ల వివరాలను వెల్లడిస్తారు. ప్రతి ఓటరు తమ పేరు, చిరునామా వివరాలను పరిశీలించి, తప్పులుంటే తెలపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు.



# ఇస్రోజీవాడిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**కామారెడ్డి ఆగస్టు 26 (న్యూస్ వార్)**

ఇస్రోజీవాడి గ్రామంలో రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. స్థానిక రేషన్ డీలర్ లోకోటి వినీత్ కుమార్ అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. గ్రామంలో రేషన్ కార్డు కలిగి ఉన్న లబ్ధిదారులందరికీ ఖచ్చితంగా స్మార్ట్ కార్డును పంపిణీ చేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డ్ అందేలా చర్యలు తీసుకుంటామని డీలర్ వినీత్ కుమార్ తెలిపారు.



## మాచారెడ్డి పీఏసీఎస్ చైర్మన్ గా నౌసిలాల్ నాయక్ నియామకం



**కామారెడ్డి ఆగస్టు 26 (న్యూస్ వార్ )**

కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని మాచారెడ్డి వ్యవసాయ సహకార సంఘానికి (పీఏసీఎస్) నూతన చైర్మన్ గా నౌసిలాల్ నాయక్ ను నియమించారు . ఈ సందర్భంగా నూతన చైర్మన్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు షబ్బీర్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నునావత్ గణేష్ నాయక్, మాచారెడ్డి సర్పంచ్ సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రారం గ్రామంలో కోటిలింగ యజ్ఞానికి పార్థివ లింగాల తయారీ



**కామారెడ్డి ఆగస్టు 26 (న్యూస్ వార్)**

నాగిరెడ్డిపేట్ మండలం జలాల్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రారం గ్రామంలోని హనుమాన్ మందిరంలో సర్పంచ్ నిజాంపేట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్థివ లింగాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతిర్వాసు విద్యాపీఠం పీఠాధిపతి బ్రహ్మశ్రీ డా. శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో సంగారెడ్డి ఫసల్ వాడిలో నిర్వహించే దశ కోటి లింగ యజ్ఞం కొరకు అవసరమైన పార్థివ లింగాల తయారీ కొరకు గ్రామంలోని భక్తులంతా హనుమాన్ మందిరానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో పార్థివ లింగాల తయారీలో పాల్గొన్నారు.

## శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి గుడి కమాన్ నిర్మాణానికి భూమి పూజ

**కామారెడ్డి ఆగస్టు 26 (న్యూస్ వార్)**

బీబీపేట్ మండల కేంద్రంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి గుడి వద్ద కమాన్ నిర్మాణానికి బుధవారం నాడు వేదమంత్రోచ్చరణలతో, శాస్త్రోక్తంగా భూమి పూజ జరిగింది. ఈ



కార్యక్రమంలో శివార్ రామ్ రెడ్డి పల్లి సర్పంచ్ ధరణి లక్ష్మి శ్రీనివాస్, బీబీపేట్ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయినాథ్ సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుగ్రామాల ప్రజలు, పలువురు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీర్కూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడికి ఘన సన్మానం



**కామారెడ్డి ఆగస్టు 26 (న్యూస్ వార్)**

బాన్సువాడ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీర్కూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన అరిగే ధర్మతేజను బీఆర్ఎస్ నాయకుడు షేక్ జుబేర్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామాలకు అందవలసిన నిధుల విషయంలో కానీ ప్రజా సంక్షేమ పథకాల అమలు పట్ల కానీ పూర్తి బాధ్యతతో మెలుగుతూ, గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి నవరత్న అవార్డుకు ఎంపికైన డాక్టర్ బాలు



**కామారెడ్డి ఆగస్టు 26 (న్యూస్ వార్)**

రక్తదాన సేవల్లో చేసిన విశేష కృషికి గుర్తింపుగా డాక్టర్ బాలుకు ప్రముఖ సామాజిక సేవకులు గంజి రాజమౌళి గుప్త వాసవి నవరత్న అవార్డును ప్రధానం చేశారు. డాక్టర్ బాలు 2007 నుంచి నిరంతరాయంగా రక్తదాన సేవలు అందిస్తూ తాను వ్యక్తిగతంగా 84 సార్లు రక్తదానం చేయడంతో పాటు, తలసేమియా బాధితులకు సుమారు 6 వేల యూనిట్ల రక్తాన్ని అందించారు. మొత్తం 25 వేలకు పైగా యూనిట్ల రక్త సేకరణలో ఆయన కీలక పాత్ర పోషించటంతో ఈ పురస్కారం ఆయన నిస్వార్ధ సేవలకు గుర్తింపుగా నిలిచింది.

## ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టండి

**కామారెడ్డి ఆగస్టు 26 (న్యూస్ వార్)**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 8 మండలాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాల కోసం గ్రామస్థాయిలో కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ ను కలిసిన సందర్భంగా ఈ ప్రతిపాదనను వారి దృష్టికి తీసుకెళ్లారు. కమ్యూనిటీ హాల్ అవసరమైన గ్రామాలను గుర్తించి నిధులు మంజూరు చేయాలని, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు, సమావేశాలకు ఈ హాళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపుతూ, ఈ హాళ్ల నిర్మాణానికి సహకరించాలని కోరారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,